క్లుప్తంగా

ఎస్పీని కలిసిన సీఐ



మహబూబాబాద్ రూరల్/మరిపెడ: జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్‌ను మరిపెడ సీఐగా బాధ్యతలు స్వీకరించిన ఎల్.రాజు శనివారం మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మరిపెడలో ఇప్పటి వరకు పనిచేసిన సీఐ సాగర్ ఐజీ కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో కొత్తగూడెం టూ టౌన్‌లో పనిచేస్తున్న ఎల్.రాజుకు పోస్టింగ్ ఇవ్వగా బాధ్యతలు చేపట్టారు.

సురేష్‌కు ఉత్తమ కార్యదర్శిగా పురస్కారం



పెద్దవంగర: అంకిత భావాలతో చేపట్టిన సామజిక సేవా కార్యక్రమాలకు గాను చింతల సురేష్ ఉత్తమ కార్యదర్శిగా పురస్కారాన్ని అందుకున్నారు. శనివారం లయన్ స్టిక్ 2022–23 పురస్కారాలు జనగామ జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ ప్రధానోత్సవ వేడుకల్లో బెస్ట్ సెక్రటరీ అవార్డు పేరిట డిస్ట్రిక్ గవర్నర్ కన్న పరశురాములు, ఫస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకొని సన్మానం పొందాడు.

బొడ్రాయి పూజలు



మరిపెడ రూరల్: మండలంలోని దంట్లకుంట తండా గ్రామ పంచాయతీ పరిధిలోని బొడ్రాయి ప్రతిష్ఠాపన తృతీయ వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ గుగులోతు భరత్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రజలంతా బొడ్రాయి అమ్మవారి ప్రాంగణానికి బోనాలతో తరలివచ్చారు. మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో భూక్య వెంకన్న, బానోతు పాండు, భూక్య ప్రవీణ్, రామన్న, గిరిజన మహిళలు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి



కేసముద్రం: పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి, చట్టబద్ధత కల్పించాలని ఎంఎస్‌పీ జిల్లా కోఆర్డినేటర్ గుగ్గిళ్ల పీరయ్య డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన ఎమ్మార్పీఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కంటిపుడి అరుణ్‌కుమార్, వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు వెంకన్న పాల్గొన్నారు.

ఉర్సు ఉత్సవాల్లో ప్రత్యేక పూజలు



మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఈదులపూసపల్లి గ్రామంలో జరిగిన హజ్రత్ సయ్యద్ ఇమాం షావలి ఉర్సు ఉత్సవాల్లో శనివారం కాంగ్రెస్ నేతలు పాల్గొని చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు భూక్య మురళీనాయక్, మండల అధ్యక్షుడు మిట్టకంటి రామ్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు పోతురాజు రాజు, వార్డ్ కౌన్సిలర్లు కోడి నాగలక్ష్మీశ్రీను, తదితరులు పాల్గొన్నారు.

దాడి ఘటనలో కేసు నమోదు

బయ్యారం: మండలంలోని ఉప్పలపాడులో శుక్రవారం రాత్రి జరిగిన కొట్లాట ఘటనలో ఇరువురు వ్యక్తులపై పోలీసులు కేసులు నమోదు చేశారు. గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్, పొంగులేటి వర్గీయులు కోడి అరుణ్‌కుమార్ నడుమ వివాదం చోటుచేసుకొని కొట్లాటకు దారితీసింది. దీంతో ఇరువురు వ్యక్తులు ఒకరిపై మరొకరు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా అరుణ్‌కుమార్ తనను కులంపేరుతో దూషించాడని లక్ష్మణ్‌నాయక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అరుణ్‌కుమార్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసును నమోదు చేసినట్టు ఎస్సై రమాదేవి తెలిపారు.

పకడ్బందీగా గ్రూప్–4 పరీక్ష

మహబూబాబాద్ అర్బన్: మానుకోట జిల్లా కేంద్రంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల, కళాశాలలో శనివారం గ్రూప్ –4 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఈక్రమంలో అభ్యర్థులు కొన్ని సెంటర్లకు 5 నుంచి 10 నిమిషాలు ఆలస్యంగా వచ్చిన అభ్యర్థులను అధికారులు అనుమతించలేదు.

గూడూరు: మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర హైస్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో గ్రూప్–4 పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయి. మూడు సెంటర్‌లలో 888 మందికి గాను 716 మంది, మధ్యాహ్నం 888 మందికి గాను 718 మంది పరీక్షకు హాజరైనట్లు అధికారులు తెలిపారు.

మరిపెడ: మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని ఆరు కేంద్రాల్లో గ్రూప్–4 పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

డోర్నకల్: డోర్నకల్‌లోని మూడు పాఠశాలల్లో సెయింట్ ఆగ్నేస్ కేంద్రంలో 360 మందికి 295 మంది, నిర్మలా స్కూల్‌లో 238 మందికి 185 మంది, బ్రిలియంట్ పాఠశాలలో 288 మందికి 233 మంది హాజరయ్యారు.

కురవి: మండల కేంద్రంలోని ఏకలవ్య గిరిజన మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో గ్రూప్–4 పరీక్షలు శనివారం ప్రశాంతంగా జరిగాయి. 10 గదుల్లో 240 మంది అభ్యర్థులకు గాను ఉదయం, సాయంత్రం జరిగిన పరీక్షలకు 197 మంది హాజరయ్యారు.

బయ్యారం: బయ్యారంలో 240 మంది అభ్యర్థులకు గాను 201 మంది అభ్యర్థులు పరీక్షకు హజరు కాగా 39 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. ఎస్సై రమాదేవి సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.



మహబూబాబాద్ అర్బన్: అభ్యర్థులను తనిఖీ చేస్తున్న మహిళా పోలీస్



నెల్లికుదురు: ఆదర్శపాఠశాల వద్ద గోడ దూకిన అభ్యర్థిని పంపిస్తున్న ఎస్సై

కేసముద్రం: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ, జెడ్పీఎస్ఎస్ సెంటర్‌లలో గ్రూప్–4 పరీక్షలు శనివారం ప్రశాంతంగా జరిగాయి. ఈమేరకు జెడ్పీఎస్ఎస్‌లో 264 మందికి గాను, 214 మంది అభ్యర్థులు హాజరుకాగా, ప్రభుత్వ జూనియర్ కాలేజీలో 240 మందికిగాను, 201 మంది అభ్యర్థులు హాజరైనట్లు సెంటర్ నిర్వాహకులు తెలిపారు.

దంతాలపల్లి: మండల కేంద్రం ఉన్నత పాఠశాలలో పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు పరీక్షల నిర్వాహణ అధికారి శ్రీనువాస్ తెలిపారు. మొత్తం అభ్యర్థులు 312 మందికి గాను ఉదయం పరీక్షకు 252 మంది, మధ్యాహ్నం పరీక్షకు 249 మంది అభ్యర్థులు హాజరైనట్లు ఆయన తెలిపారు.



కేసముద్రంలో: సెంటర్ వద్ద అభ్యర్థులను తనిఖీ చేస్తున్న ఎస్సై తిరుపతి



తొర్రూరు: చిన్నారిని లాలిస్తున్న కానిస్టేబుల్ శ్రీలత

తొర్రూరు: పట్టణంలో గ్రూప్–4 పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. పట్టణంలోని 10 సెంటర్లలో 4వేల మంది అభ్యర్థులు హాజరయ్యారు.

నెల్లికుదురు: మండల కేంద్రంలోని ఆదర్శపాఠశాలలో 432 మంది అభ్యర్థులకు 353మంది పరీక్షలకు హాజరయ్యారు. మొదటి పేపర్‌కు ముగ్గురు అభ్యర్థులు ఆలస్యంగా రాగా పోలీసులు అనుమతించలేదు. సెంకడ్ పేపర్‌కు ఓ మహిళను అనుమతించలేదు. మరో అభ్యర్థి సెకండ్ పేపర్ పరీక్ష రాసేందుకు సెంటర్‌కు వచ్చే వరకు గేటుకు తాళం వేసి ఉందని గేటు పక్క గోడ దూకి సెంటర్‌లోకి ప్రవేశించే ప్రయత్నం చేయగా అక్కడి పోలీసులు అడ్డుకొని పంపిణీ చేశారు.



గూడూరు: ఆలస్యంగా వచ్చిన అభ్యర్థిని పంపిస్తున్న పోలీసులు



బయ్యారం: తల్లి నంబర్ చూస్తున్న కుమారుడు



డోర్నకల్: సెయింట్ ఆగ్నేస్ వద్ద..

సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి

కేసముద్రం: ప్రధాని మోదీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికి వివరించాలని బీజేపీ మండల అధ్యక్షుడు పాదిల నర్సింహరెడ్డి, తమిళనాడు వాసి, మండల విస్తారక్ చిన్నదొరై అన్నారు. శనివారం మండలంలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లభు వెంకటేశ్వర్లు, అధికార ప్రతినిధి కొమ్మాల వెంకట్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గాంతి వెంకట్‌రెడ్డి, బోగోజు నాగేశ్వ రాచారి, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రామడుగు వెంకటాచారి పాల్గొన్నారు.

కూలి రూ.600 ఇవ్వాలి

మహబూబాబాద్: కూలీలకు రోజువారి వేతనం రూ.600 ఇవ్వాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు, ఎం.వీరన్న డిమాండ్ చేశారు. సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం కూలీల సమస్యలపై కలెక్టరేట్‌లో వినతిపత్రం అందచేశారు. సత్యం, యాకయ్య, బలరాం పాల్గొన్నారు

నూతన కమిటీ ఎన్నిక

పెద్దవంగర: భవన నిర్మాణ కార్మిక సంఘం సీఐటీయూ అనుబంధ మండల నూతన కమిటీని శనివారం మండల కేంద్రంలోని సాయి గార్డెన్‌లో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా రాపోలు వీరయ్య, కార్యదర్శి తడకమల్ల ఐలయ్య, కోశాధికారిగా తిమ్మడి రవిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా మడిపెద్ది నరేష్, వద్ది రామ్మూర్తి, సహాయ కార్యదర్శిగా కొండ సంపత్, గుంటుక కుమార్, సలహాదారులుగా దంతాలపల్లి వెంకన్న, కనుకుంట్ల సతీష్ నియమితులయ్యారు.

ప్రభుత్వాన్ని గద్దెదించే వరకూ పోరాటం

మహబూబాబాద్ రూరల్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి స్థిరత్వం లేదని బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదించేంతవరకు పోరాడాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు డాక్టర్ భూక్య మురళీనాయక్ అన్నారు. మహబూబాబాద్ డీసీసీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేరిక సందర్భంగా ఆదివారం జరగనున్న కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మంత్రి కేటీఆర్ మానుకోట రాక సందర్భంగా ప్రతిపక్షాలను అరెస్ట్ చేయడం దుర్మార్గమని విమర్శించారు. అభివృద్ధి చేశామని చెబుతున్న బీఆర్‌ఎస్ నాయకులు ప్రతిపక్షాలకు భయపడటం ఎందుకని ప్రశ్నించారు. మంత్రి కేటీఆర్ రాక సందర్భంగా మానుకోట జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లకు సెలవులు ఎందుకు ఇచ్చారన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి చరమగీతం పాడాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి చుక్కల ఉదయ్ చందర్, కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు మిట్టకంటి రాంరెడ్డి, పోతురాజు రాజు, నాయకులు ధస్రునాయక్, నారాయణ, నరేష్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం సభను విజయవంతం చేయాలి

తొర్రూరు రూరల్: ఖమ్మంలో చేపట్టిన కాంగ్రెస్ పార్టీ జనగర్జన సభకు నేడు ఆదివారం మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు జక్కుల రాంరెడ్డి కోరారు. కార్యక్రమంలో నాయకులు కుమార్, రంగయ్య, కుమారస్వామి, బిక్షపతి, ఐలయ్య, మధుకర్, పాల్గొన్నారు.



మహబూబాబాద్ రూరల్: మాట్లాడుతున్న భరత్ చందర్ రెడ్డి, మురళీనాయక్

విజయవంతం చేయాలి

గంగారం: ఖమ్మంలో నేడు జరిగే జనగర్జన విజయవంతం చేయాలని మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు అన్నారు.

స్వచ్ఛందంగా తరలివస్తారు..

డోర్నకల్: ఖమ్మంలో ఆదివారం జరిగే కాంగ్రెస్ సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలివస్తారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్‌యాదవ్ శనివారం తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పగడాల వెంకన్న, సుమేర్‌చంద్‌జైన్, రామకోటి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరనున్న జెడ్పీటీసీ సభ్యురాలు

గార్ల: ఖమ్మంలో జరిగే పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన గర్జన సభలో బీఆర్‌ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరనున్నట్లు జెడ్పీటీసీ సభ్యురాలు జాటోత్ ఝాన్సీలక్ష్మి శనివారం తెలిపారు.

బీఆర్‌ఎస్‌కు పలువురి రాజీనామా

బయ్యారం: మండలంలోని పలు గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు ప్రకటించారు. శనివారం బయ్యారంలో నిర్వహించిన సమావేశంలో ఈ మేరకు తమ నిర్ణయాన్ని వెల్లడించారు. రాజీనామా చేసిన వారిలో సర్పంచులు వెంకటేశ్వర్లు, వెంకన్న, స్వరూప, రమణ, ఎంపీటీసీ సోమేష్, సొసైటీ డైరెక్టర్ యశోద, కాచనపల్లి ఉపసర్పంచ్ పాండు, సర్పంచులు కృష్ణవేణి తదితరులు ఉన్నారు.

ఆస్పత్రికి తరలింపు



డోర్నకల్: అనారోగ్యంతో బాధపడుతూ రైలులో ప్రయాణిస్తున్న వ్యక్తిని డోర్నకల్ రైల్వేస్టేషన్‌లో 108 సిబ్బంది మహబుబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. మచిలీపట్నంకు చెందిన హరి శనివారం రైలులో డోర్నకల్ మీదుగా ప్రయాణిస్తుండగా అతనికి కాలికి పుండ్లు కావడం, దుర్వాసన వెదజల్లుతుండటంతో ఇతర ప్రయాణికులు అతడిని డోర్నకల్‌లో దించి 108కి సమాచారం అందించారు. రైల్వే స్టేషన్‌కు చేరుకున్న సిబ్బంది కాలికి చికిత్స చేసిన అనంతరం మహబుబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

అంతర్జాతీయ డాక్టర్స్ డే



మహబూబాబాద్ అర్బన్: వైద్యులను సన్మానిస్తున్న సిబ్బంది

మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలో శనివారం డాక్టర్ల దినోత్సవం పుస్కరించుకొని వైద్యులను సన్మానించి సత్కారించారు. కార్యక్రమంల్లో వైద్యాధికారులు డాక్టర్ సుధీర్ నాయక్, డాక్టర్ విజయ, డాక్టర్ రూప, డాక్టర్ కిరణ్‌మై, ఎంఎల్‌హెచ్‌పి నితిన్, దీపీక, వసంతరాణి, ఆరోగ్యవిస్తర్ణ అధికారి రామకృష్ణ పాల్గొన్నారు.

గార్ల: జాతీయ డాక్టర్ల దినోత్సవం పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గార్ల సీహెచ్‌సీ ఆస్పత్రిలో డాక్టర్లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో క్లబ్ మండల అధ్యక్షుడు తునగర్ విజయ్‌కుమార్, గౌరవ అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, ప్రధాన కార్యదర్శి ఆర్ విమల్‌కుమార్ జైన్ పాల్గొన్నారు.

నెల్లికుదురు: లయన్స్ క్లబ్ నెల్లికుదురు, తొర్రూర్ వారి ఆధ్వర్యంలో శనివారం మండలంలోని బ్రాహ్మణకొత్తపల్లి, కాచికల్ గ్రామాలల్లో డాక్టర్స్ డేను ఘనంగా నిర్వహించారు. కార్మికులు 100 మందికి రెన్ కోట్స్, వృద్ధులకు పండ్లు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ చింతకుంట్ల యాకయ్య, పీడీజి తమ్మెర లక్ష్మినరసింహరావు, రిజినల్ చైర్‌పర్సన్ తమ్మెర శారద, డిస్టిక్ గవర్నర్ ఎస్‌వీ రావు, జోన్ చైర్మన్ నాగవాణి పాల్గొన్నారు.



డోర్నకల్: వైద్యుడిని సన్మానిస్తున్న యూనియన్ నాయకులు



నెల్లికుదురు: ఆర్ఎంపీలను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ బాధ్యులు

డోర్నకల్: స్థానిక రైల్వే ఆస్పత్రిలో రైల్వే కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రైల్వే వైద్యుడు డాక్టర్ సునిల్‌కుమార్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పెన్షనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు వెంకటేశ్వర్ రావు, గనిపాక స్వామి, నాయకులు పాల్గొన్నారు.

తొర్రూరు: వైద్యుల సేవలు నిరుపమానమని వాసవి క్లబ్ జిల్లా ఇన్‌చార్జ్ ప్రొద్దుటూరి గౌరీశంకర్ అన్నారు. డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో స్థానిక వైద్యులను సత్కరించారు. కార్యక్రమంలో వాసవిక్లబ్, వనితా క్లబ్‌ల అధ్యక్షుడు వజినెపల్లి అనిల్‌కుమార్, దీప, వైద్యులు పాల్గొన్నారు.

ఎల్‌హెచ్‌పీఎస్ ఆవిర్భావ దినోత్సవం



నెల్లికుదురు: ఎల్‌హెచ్‌పీఎస్ జెండాను ఆవిష్కరించి మాట్లాడుతున్న బెల్లయ్య నాయక్

నెల్లికుదురు: మండల కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో ఎల్‌హెచ్‌పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం ఎల్‌హెచ్‌పీఎస్ మండల అధ్యక్షుడు జాటోతు వీరన్న అధ్యక్షతన నిర్వహించారు. ఎల్‌హెచ్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు తేజావత్ బెల్లయ్య నాయక్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు నారాయణ, శంకర్, ఎదల్ల యాదవ రెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

గూడూరు: మండల కేంద్రంలో ఎల్‌హెచ్‌పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల అధ్యక్షుడు చందులాల్‌నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నాయకులు చంటి, రామ్మూర్తి, శరత్, అఖిల్, బాలునాయక్ పాల్గొన్నారు.

కళాశాలల్లో ఉచిత భోజనం అందించాలి

మహబూబాబాద్ అర్బన్: 2023–24 విద్యాసంవత్సరంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజనం అందించాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి గుగులోత్ సూర్యప్రకాష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో శనివారం ఆయన మట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీరియింబర్స్‌మెంట్ విడుదల చేయాలన్నారు. విద్యార్థి సంఘాల నాయకులపై అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని, ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడీని అరికట్టాలన్నారు. సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి బానోత్ సింహాద్రి, జిల్లా కమిటీ సభ్యులు కడారి ప్రవీణ్, ఉమేష్, చందు పాల్గొన్నారు.



మహబూబాబాద్ అర్బన్: మాట్లాడుతున్న సూర్యప్రకాష్

మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలి

గార్ల: ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడారు. సమావేశంలో అబ్దుల్ కలాం, గణేష్, మహేందర్, ప్రవీణ్, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

‘మా భూమి మాకే ఇవ్వాలి’

దంతాలపల్లి: మండలం బీరిశెట్టిగూడెం గ్రామంలో మా భూమి మాకే ఇవ్వాలంటూ గిరిజన రైతులు తిరుగబడ్డ సంఘటన శనివారం చోటు చేసుకుంది. గిరిజన రైతులు తెలిపిన వివరాల ప్రకారం.. అదే గ్రామానికి చెందిన బానోత్ హచ్య భార్య చినపోయిన అనంతరం ఆరుగురు కుమారులు, ముగ్గురు కూతుర్లతో నర్సింహులపేట మండలంలోగల చర్లచంద్రు తండాకు పాలివాల దగ్గరకు బతుకుదెరువు కోసం వెళ్లాడు. ఈ క్రమంలోనే 25 సంవత్సరాల క్రితం సర్వేనంబర్ 245/1/1–246/2/2 లోగల 4–20 గుంటల భూమిని గ్రామానికి చెందిన అనుమాండ్ల రమణరెడ్డి ఎంపీటీసీ, వాళ్ల తండ్రి నారాయణరెడ్డికి సంవత్సరానికి రూ.750 చొప్పన కౌలుకు ఇచ్చామన్నారు. కాలక్రమేన పెద్దవాళ్లు చనిపోవడంతో మాభూమిని ఎంపీటీసీ కుటుంబ సభ్యులు అక్రమంగా పట్టా చేయించు కున్నారని ఇదే విషయంపై వారిని నిలదీయగా భూమి మాదే నని ఎక్కడ చెప్పకుంటారో చెప్పకొమ్మని బెదిరిస్తున్నారన్నారు. శనివారం ఆ భూమిలో సంబంధిత రైతులు ట్రాక్టర్లతో దున్ని విత్తనాలు వేసుకుంటామని పూనుకున్నారు. దీంతో ఇరువురికి గొడవ జరగగా సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు సర్దిచెప్పి పంపించారు.



వాగ్వాదానికి దిగిన ఇరువర్గాల రైతులు

సంక్షిప్త సమాచారం

జీవవైవిధ్య కమిటీ సమావేశం

కేసముద్రం: మండలంలోని కల్వల గ్రామపంచాయతీలో శనివారం జీవవైవిధ్య కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా అధికారి లక్ష్మి మాట్లాడుతూ.. జీపీ పరిధిలోని మొక్కలు, జంతువులు, పక్షులు, చేపలు, పంటలు, ఔషద మొక్కలను ప్రజా జీవవైవిధ్య రిజిస్టర్ చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గంట అశోక్‌రెడ్డి, కమిటీ సభ్యులు గంట దామోదర్‌రెడ్డి, ఆకుల సుధాకర్, ఎల్లాగౌడ్, అలివేలు, అనూష పాల్గొన్నారు.

దుకాణాలకు వేలం

గార్ల: మండలంలోని మర్రిగూడెం వేట వేంకటేశ్వరస్వామి దేవాయలంలో దుకాణాల ఏర్పాటు కోసం జిల్లా ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ నందనం కవిత సమక్షంలో శనివారం వేలంపాట నిర్వహించారు. టెంట్ సామగ్రి సప్లై కోసం జాటోత్ కృష్ణ రూ.2,16,000 వేలంపాట పాడి దక్కించుకున్నాడు. కూల్‌డ్రింక్స్, కిరాణం దుకాణం కోసం రూ.50,116 కు అజ్మీర కిశోర్ దక్కించుకున్నాడు.

పోడు రైతులపై కేసులు ఎత్తివేత

మహబూబాబాద్ అర్బన్: గిరిజన ఆదివాసీ సంఘాల లంబాడ హక్కుల పోరాట సమితి పోరాటల ఫలితంగానే పోడు భూములకు పట్టాలు జారీ, పోడు రైతులపై కేసులు ఎత్తివేశారని ఎల్‌హెచ్‌పిఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జ్ గుగులోత్ భీమానాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సంఘ భవనంలో శనివారం ఎల్‌హెచ్‌పీఎస్ జెండాను నాయకులు ఆవిష్కరించారు.

మండల కమిటీ ఎన్నిక

డోర్నకల్: మండలంలోని చిలుకోడు గ్రామంలో శనివారం మండల ఎరుకల సంఘం ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. మండల అధ్యక్షుడిగా రుద్రాక్షల మోహన్, ప్రధాన కార్యదర్శిగా మొగిలి రామకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కుంభం ప్రభాకర్, కోశాధికారిగా రుద్రాక్షల ఏసు ఎన్నికయ్యారు.

లబ్ధిదారుల గుర్తింపుపై సర్వే

డోర్నకల్: అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్రూం ఇళ్లు, పింఛన్లు మంజూరు చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి శెట్టి వెంకన్న డిమాండ్ చేశారు. మండలంలోని వెన్నారం గ్రామంలో శనివారం ప్రభుత్వ పథకాలకు అర్హులైన లబ్ధిదారుల గుర్తింపుపై సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో ఉప్పనపల్లి శ్రీనివాసరావు, జాగర్లమూడి ప్రసాద్, దేవేందర్ పాల్గొన్నారు.

వైద్యశిబిరం

కురవి: మండలంలోని రాజోలు శివారు స్టేషన్‌గుండ్రాతిమడుగు గ్రామంలో లయన్స్‌క్లబ్ గార్ల ఆధ్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరంతోపాటు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు తునగర్ విజయ్, సర్పంచ్ లాలు, వార్డు సభ్యులు రాజా, కబీర్, శ్రీను, మాలోత్ సూర్యానాయక్, సలేంద్ర శ్రీను, లయన్స్‌క్లబ్ కార్యదర్శి ఆర్.విమల్‌జైన్ పాల్గొన్నారు.

మున్నూరు కాపులు ఐక్యంగా ఉండాలి

కురవి: మున్నూరుకాపు కులస్తులు ఐక్యంగా ఉండాలని మున్నూరుకాపు సంఘం మండల అధ్యక్షుడు మద్దెల రమేష్‌పటేల్ అన్నారు. శనివారం మండలంలోని గుండ్రాతిమడుగు(విలేజీ) గ్రామంలో గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా పత్తి వెంకన్నపటేల్, ఉపాధ్యక్షుడిగా మిరియాల రాంబాబు, కార్యదర్శిగా గాండ్ల వినయ్, కోశాధికారిగా వెలిమిశెట్టి నరసయ్య, మరికొందరిని కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అంతర్జాతీయ సహకార దినోత్సవం



గార్ల: అంతర్జాతీయ సహకార దినోత్సవం పురస్కరించుకొని శనివారం గార్లలోని సహకార బ్యాంకులో పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ సహకార జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ గంగావత్ లక్ష్మణ్‌నాయక్, డైరెక్టర్లు నాదేళ్ల రామారావు, వెంకటేశ్వర్లు, ఆడెపు వెంకటేశ్వర్లు, వెంకట్‌రెడ్డి, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి నవోదయ సీటు



కురవి: మండల కేంద్రంలోని సిద్దార్థ హైస్కూల్‌కు చెందిన విద్యార్థి వంగూరి రిత్విక్‌కు ఇటీవల ప్రకటించిన నవోదయ 6వ తరగతి ప్రవేశ పరీక్షలో సీటు లభించినట్లు పాఠశాల కరస్పాండెంట్ అల్వాల ఉమారాణి, ప్రిన్సిపాల్ అల్వాల కార్తీక్ శనివారం తెలిపారు.

విజయవంతం చేయండి

కొత్తగూడ: ఈనెల 5న మరిపెడలో జరిగే ఎస్సీ వర్గీకరణ సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా కోఆర్డినేటర్ గుగ్గిళ్ల పీరయ్య కోరారు. మండలకేంద్రంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో నాయకులు యాకయ్య, ప్రేమ్‌సాగర్, శంకర్, సమ్మయ్య, వెంకన్న, డేవిడ్, రవి, విక్రమ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

కొండచిలువ హతం

కేసముద్రం: ఇనుగుర్తి మండలంలోని చీన్యాతండాజీపీ శివారు ఐలయ్యబావి తండాలో కొండచిలువను హతం చేసిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. వివరాల ఇలా ఉన్నాయి.. తండాలోని ఓ రైతు తన పంటపొలం వద్ద వ్యవసాయ పనులు నిర్వహిస్తుండగా, అటుగా వచ్చిన కొండచిలువను చూసిన తండావాసులంతా భయాందోళనకు గురై, ప్రాణభయంతో కర్రలతో కొట్టి కొండచిలువను చంపారు.